57)ముఖారి

ప|| ఏటికే యీ దోసము మీ రెఱుగరటే | ఆట దాననింతే నన్ను ఆఱడిబెట్టకురే ||

చ|| తామర మొగ్గలవంటి తగిన నా చన్నులివి | కాముని యమ్ములనేరు కాంతలదేమే |
నా మగని కౌగిటలో ననిచే జక్క వలవి | ప్రేమమున మారుబేరు పెట్టుదురటే ||

**************************************************************************************



**************************************************************************************

చ|| చందురుని బోలేటి సరసపు నా మోము | అందపు బూబంతియంటా నాడు కోకురే |
ముందు నా రమణునికి మోము చూచేటద్దమిది | కందువలేని నిందలు గడింతురటే ||

చ|| తీగెవంటి నామేను దిక్కుల మెఱుగనుచు | పోగులుగా సారె సారె బొగడకురే |
బాగుగ శ్రీవేంకటేశు పానుపుపై చిగురిది | మోగము గూడెను వేరే వుప్పటించ నేటికే ||